# వరంగల్ వాయిస్

www.warangalvoice.net

Evening Daily

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 93 | శుక్రవారం | 06 అక్టోబర్ 2023 | పేజీలు : 08 | వెల రూ. 5




## మంత్రి సుడిగాలి పర్యటన

రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖామాత్యులు కల్వకుంట్ల తారక రామారావు శుక్రవారం వరంగల్ ట్రై సిటీలో సుడిగాలి పర్యటన చేశారు. ఇందులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ముందుగా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు హెలికాప్టర్లో చేరుకొని అక్కడినుంచి రోడ్డు మార్గాన అన్ని అభివృద్ధి కార్యక్రమాలకు రిబ్బన్ కటింగ్ చేశారు. వచ్చేది మన ప్రభుత్వమే అంటూ భరోసా ఇచ్చారు. దాస్యం వినయ్ భాస్కర్, నన్నపునేని నరేందర్‌లను ఆశీర్వదించాలని కోరారు.

-వరంగల్ వాయిస్, హనుమకొండ



# కారు కావాలా.. బేకార్‌గాళ్లు కావాలా..?



వివరాలు 2లో..

### ఎవరు కావాలో ప్రజలే తేల్చుకోవాలి

- ఈ గట్టున ఉన్నది సేవకులు.. ఆ గట్టున ఉన్నది 60ఏళ్లు పీల్చి పిప్పి చేసిన రాబందులు
- తొమ్మిదిన్నర ఏళ్ల కేసీఆర్ పాలనలో అద్భుత ప్రగతి
- ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్
- రూ.900కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
- వరంగల్ ఈస్ట్, వెస్ట్ నియోజక వర్గాల్లో సుడిగాలి పర్యటన

ఈ గట్టున రైతు బంధు ఇచ్చి రైతులందరినీ ఆదుకున్న ప్రభుత్వం ఉంది.. ఆ గట్టునేమో 60 ఏళ్లు మనల్ని పీక్కుతిన్న రాబందులున్నారు. ఈ గట్టునేమో పేదలకు పనికొచ్చే స్కీములు.. ఆగట్టున కాంగ్రెస్, బీజేపీల స్కాములు తప్ప వేరే లేవు. ఈ గట్టున నీళ్లున్నయ్.. ఆగట్టున కన్నీలున్నయ్. ఈ గట్టున కారు ఉన్నది..ఆ గట్టున కాంగ్రెస్, బీజేపీలకు చెందిన బేకార్‌గాళ్లున్నరు. ఆలోచించండి..ఎవరు కావాలో తేల్చుకోండి అంటూ ఐటీ, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కోరారు. రూ.900 కోట్లతో వరంగల్ ఈస్ట్, వెస్ట్ నియోజకవర్గాల్లో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శుక్రవారం మంత్రి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా హనుమకొండ పరిధిలోని కుడా గ్రౌండ్‌తో పాటు వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలోని ఖిలావరంగల్ వాకింగ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభల్లో ఆయన ప్రసంగించారు. సంక్రాంతి పండుగకు వచ్చే గంగిరెద్దుల్లా ఎన్నికలు అనగానే వస్తున్న కాంగ్రెస్, బీజేపీ నాయకులను నమ్మి మోసపోవద్దని కేటీఆర్ పిలుపునిచ్చారు. - వరంగల్ వాయిస్, వరంగల్

## చాంబర్‌కు శుభాకాంక్షలు



వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ 75 వసంతాల వజ్రోత్సవాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంత్రి కేటీఆర్ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆహ్వానం మేరకు శుక్రవారం సాయంత్రం చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయానికి విచ్చేసిన ఆయన చాంబర్ పాలకవర్గాన్ని కొనియాడారు. రైతులకు, వ్యాపారులకు మధ్య వారధిలా వ్యవహరిస్తున్న చాంబర్ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. - వరంగల వాయిస్, కాశిబుగ్గ

## త్వరలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు: మంత్రి కేటీఆర్

సిక్స్ మెన్ కమిటీకి సర్క్యులర్ కాపీ అందజేత



8లో..



8లో

## పీహెచ్‌డీ విద్యార్థులకు న్యాయం చేయండి..

మంత్రికి విద్యార్థి జేఏసీ నేతల వినతి







# కారు కావాలా.. బేకార్‌గాళ్లు కావాలా..?



**ఎవరు కావాలో ప్రజలే తేల్చుకోవాలి**

**తొమ్మిదిన్నర ఏళ్ల కేసీఆర్ పాలనలో అద్భుత ప్రగతి**

**ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్**

**వరంగల్ ఈస్ట్, వెస్ట్ నియోజకవర్గాల్లో సుడిగాలి పర్యటన**

**రూ.900కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లో హనుమకొండ జిల్లాల్లో ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ శుక్రవారం సుడిగాలి పర్యటన చేశారు. రూ.900 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం హన్మకొండలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. తెలంగాణ వచ్చిన తర్వాత అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేయడంతోపాటు తొమ్మదిన్నర ఏళ్లలో వేల కోట్లతో రెండు నియోజకవర్గాలను అభివృద్ధి చేసుకున్నామన్నారు. ఉదయం 10.45 గంటలకు హనుమకొండ ఆర్ట్స్, సైన్స్ కళాశాల గ్రౌండ్ కు హెలీక్యాప్టర్ లో చేరుకున్న మంత్రికి ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ తోపాటు, వరంగల్, హనుమకొండ కలెక్టర్లు, ఇతర ప్రజా ప్రతినిధులు పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హనుమకొండలోని హయగ్రీవ చారి గ్రౌండ్ లో ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లు.. కేసీఆర్ పథకాలు కాపీ కొట్టి, ఆయనిచ్చినదానికంటే ఓ రూపాయి ఎక్కువ ఇస్తాం అని చెబుతూ ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్, బీజేపీలు చూస్తున్నాయని ఆరోపించారు. తెలంగాణ వచ్చిన తర్వాత కూడా ప్రధాని మోడీ రాష్ట్రంపై విషం కక్కుతున్నాడన్నారు. మరోవైపు 60 ఏండ్లుగా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ.. ఇయ్యాల అధికారం కోసం మాయ మాటలు చెబుతోందన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత రాష్ట్రం బాగుపడిందా లేదా మీరే ఆలోచన చేయాలన్నారు. 2014కు ముందు కాలిపోయే మోటార్లు, పేలిపోయే ట్రాన్సఫార్మర్లు. నేడు 24 గంటల ఉచిత కరెంట్. ఇన్వర్టర్లతో పనిలేకుండా..జనరేటర్లతో అవసరం లేకుండా చేసింది కేసీఆర్ కాదా అన్ని ప్రశ్నించారు. అప్పటి కాంగ్రెస్ పాలనలో రోజుకు ఆరు గంటల కరెంట్ అని చెప్పి.. 3 గంటలు కూడా ఇవ్వలేదు. అదే కాంగ్రెసోళ్లు ఇప్పుడు సిగ్గులేకుండా మాట్లాడుతున్నారన్నారు. కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతుండు.. 24 గంటల కరెంట్ ఎక్కడిది అంటున్నాడు. కాంగ్రెస్ నాయకులంతా వరుసగా వెళ్లి కరెంట్ వైర్లు పట్టుకుంటే తెలుస్తుంది, కరెంట్ వస్తుందా లేదా అని. దీంతో దేశానికి పట్టిన కాంగ్రెస్ దరిద్రం కూడా వదిలిపోతుందన్నారు. కరెంట్ కనబడటం లేదు అంటున్నారు. కరెంట్ తీగ చూడటానికి కేసీఆర్?లాగా సన్నగా ఉంటుంది. కానీ, ముట్టుకుంటే జాడించి తంతది అంటూ హెచ్చరించారు.

### ఖిలా వరంగల్ సభలో..

త్వరలోనే రాష్ట్రంలోని పింఛన్ దారులు శుభవార్త వింటారని మంత్రి కేటీఆర్ ప్రకటించారు. వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అధ్యక్షతన ఖిలా వరంగల్ లోని వాకింగ్ గ్రౌండ్ లో నిర్వహించిన బహిరంగ సభలో కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పండుగ వచ్చిందంటూ గంగిరెద్దులోళ్లు వచ్చినట్లుగా ఎన్నికలు అనగానే మేమి ఇది చేస్తాం..అది చేస్తాం అంటూ బేకార్ గాళ్లు వస్తుంటారు. వారి మాటలు నమ్మితే మనల్ని ముంచడం ఖాయం అన్నారు. వారికంటే మెరుగైన సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టేందుకు కేసీఆర్ ఆలోచన చేస్తున్నారని త్వరలోనే పింఛన్ దారులు శుభవార్త వింటారని వెల్లడించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటే అని బీజేపీ వాళ్లు అంటారు. కాంగ్రెస్ వాళ్లు వచ్చి.. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అంటారు. వాళ్లందరికీ ఒకటే చెబుతున్నా.. మేం ఢిల్లీ గులాంలం కాదు.. గుజరాత్ గులాంలం కాదు. మేం ఎవ్వనికి భయపడం, ఎవరికీ బీం టీం కాదు. మేం తెలంగాణ ప్రజలకు మాత్రమే జవాబుదారులం. మేం తెలంగాణ ప్రజల టీం మాత్రమే. మీరు ఢిల్లీకి భయపడతారు, సలాం కొడతారు. గుజరాత్‌కి గులాంగిరి చేస్తరు. మాకు ఆ ఖర్మ పట్టలేదు. మాకు మా తెలంగాణ గల్లీల్లో ఉండే అక్కా తమ్ముళ్లే మా బాస్‌లు అంటూ మంత్రి కేటీఆర్ ప్రకటించారు. తూర్పు నియోజకవర్గంలో ఒకే రోజు 15వేల మందికి లబ్ధి చేకూర్చే పథకాలను అందించిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కు ప్రజలు అండగా నిలువాలన్నారు. ఇంత పెద్ద సభ పెడతాడని నేను ఊహించలేదన్నారు. రాష్ట్రంలో వచ్చేది కేసీఆర్ ప్రభుత్వం..తూర్పులో గెలిచేది నరేందర్ అన్నారు. తూర్పులో 1,100 మందికి దళిత బంధు, 2,200 మందికి డబుల్ బెడ్ రూమ్ అందిస్తున్నామన్నారు.

### ఆశీర్వదించండి..

వరంగల్ తూర్పులో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, పశ్చిమలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ను ప్రజలు ఆశీర్వదించాలని మంత్రి కోరారు. ఓట్ల కోసం కనిపించే వారిని కాకుండా అన్నా..అని పిలిస్తే నేనున్నానంటూ కష్ట కాలంలో మీకు అండగా నిలిచే వీరిని గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. హైదరాబాద్ తర్వాత రెండో రాజధానిగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ అన్ని రంగాల్లో ముందుకు దూసుకుపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, ఎంపిలు పసునూరి దయాకర్, మాలోత్ కవిత, ఎమ్మెల్సీ పోచంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, అరూరి రమేష్, శంకర్ నాయక్, రాష్ట్ర చైర్మన్లు నాగుర్ల వెంకన్న, వాసుదేవ రెడ్డి, కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, మాజీ ఎంపి సీతారాం నాయక్, డీసీసీబీ చైర్మన్ మార్నేని నరేందర్ రావు పాల్గొన్నారు.

### భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి



వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నూతనంగా నిర్మించిన మహిళల, బాలల సహాయ భరోసా కేంద్రాన్ని ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు శుక్రవారం ప్రారంభించారు. లైంగిక దాడులకు గురైన మహిళలు, బాల బాలికలకు పూర్తి సహకారాన్ని అందించేందుకు తెలంగాణ ఉమెన్ సేఫ్టీ విభాగం ఆధ్వర్యంలో జెమిని సంస్థ సహకారంతో వరంగల్ రంగంపేట ప్రాంతంలో భరోసా నూతన భవనాన్ని నిర్మించారు. స్థానిక మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, అడిషనల్ డీజీపీ శిఖ గోయల్, వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ తో కలిసి శిలా ఫలాకాన్ని మంత్రి కేటీఆర్ ఆవిష్కరించగా, అడిషనల్ డీజీపీ శిఖ గోయల్ రిబ్బన్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ కలెక్టర్ శిక్తా పట్నాక్, మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ పాషా, క్రైమ్ డీసీపీ దాసరి మురళీధర్, ఏసీపీ మల్లయ్య, ఇన్ స్పెక్టర్లు సువర్ణ తో పాటు భరోసా సిబ్బంది పాల్గొన్నారు.

### క్వాడ్రంట్ టెక్నాలజీస్ ప్రారంభం..



**వరంగల్ వాయిస్, మడికొండ :** క్వాడ్రంట్ టెక్నాలజీస్ ఐటీ కంపెనీని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ శుక్రవారం క్వాడ్రంట్ టెక్నాలజీస్ సీఈవో వంశీ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ క్వాడ్రాంట్ కార్యాలయం ఏర్పాటుకు అధికారులపాత్ర కీలకమన్నారు. టాలెంట్ ఎవరు సొత్తు కాదని, కష్టపడితే ఏదైనా సాధ్యమేనన్నారు. హైదరాబాద్ లో పెట్టు బడులే కాకుండా ఎనిమిది ఐటీ హబ్ లు ఏర్పాట్లు చేశామన్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ కు దీటుగా ఇక్కడ కట్టడాలు నిర్మించడం జరిగిందన్నారు.








## విద్యార్థులకు అల్పాహారం పథకం ప్రారంభం



**వరంగల్ వాయిస్, కేసముద్రం :** మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అల్పాహారం పథకాన్ని మహబూబాబాద్ శాసన సభ్యుడు బానోత్ శంకర్ నాయక్, మహబూబాబాద్ ఎంపీ, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాలోత్ కవిత, ఎమ్మెల్సీ తక్కెళ్ల పల్లి రవీందర్ రావు శుక్రవారం ప్రారంబించారు. పేద ప్రజల ఆకలి బాధ తెలిసిన గొప్ప సీఎం కేసీఆర్ అని విద్యార్థులకు కడుపునిండా తిండి ఉన్నప్పుడే వారు నాణ్యమైన విద్యను అభ్యసించడానికి అవకాశం ఉంటుందని ఈ పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. విద్యా విధానంలో సములా మార్పులు సీఎం కేసీఆర్ తెచ్చారన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న ప్రతి పని అందరికీ ఉపయోగపడేలా ఉంటుందని, ప్రతి విద్యార్థి మంచిగా చదివి భవిష్యత్ లో గొప్ప స్థానానికి చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామ బీఆర్ఎస్ నాయకులు, అధికారులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌గా కవిత



**వరంగల్ వాయిస్, మరిపెడ :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్ ఎకనామిక్స్ బోధిస్తున్న డాక్టర్ ఏ కవిత పదోన్నతిపై రెగ్యులర్ ప్రిన్సిపాల్ గా నియమితులై శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా తెలంగాణ ప్రభుత్వం అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచిస్తూ కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో తోడ్పాటుకు కృషి చేస్తామన్నారు. పదవీ బాధ్యతలు చేపట్టిన ఆమెకు తోటి అధ్యాపకులు బోధనేతర సిబ్బందులు శుభాకాంక్షలు తెలిపారు.

## క్రీడాకారులకు కిట్ల పంపిణీ




**వరంగల్ వాయిస్, మహాదేవపూర్ :** మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ శ్రీపతిబాపు అధ్యక్షతన తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన గ్రామీణ క్రీడా ప్రాంగణంలోకి క్రీడాకారులను, క్రీడలను ప్రోత్సహించాలనే సదుద్దేశ్యంతో స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేశారు. దసరా క్రీడా కానుకలుగా టీ షర్ట్స్, వాలీబాల్, క్రికెట్ కిట్లు, వ్యాయామ వస్తువులు అందజేశారు. క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయడం తెలంగాణ యువతకు, క్రీడాకారులకు ఒక వరం లాంటిదని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. క్రీడా ప్రాంగణాలను సద్వినియోగం చేసుకోవాలనే మన ప్రభుత్వం స్పోర్ట్స్ కిట్లు ఉచితంగా అందజేస్తుందనీ తెలిపారు. యువ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉమ్మడి మండల స్థాయిలో దసరా క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేస్తున్నామని, త్వరలో తేదీలు ప్రకటిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్, వార్డు సభ్యులు కడార్ల శంకర్, గ్రామ కార్యదర్శి సమ్మయ్య, బీఆర్ఎస్ మండల యువజన అధ్యక్షుడు అలీమ్ ఖాన్, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ ఇబ్రహీం ఖాన్ తో పాటు యువకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** పట్టణానికి చెందిన ముల్లంగి ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి ఇటీవల స్వర్గస్థులు కాగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత వారి స్వగృహానికి వెళ్లి చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పర్కాల శ్రీనివాస్ రెడ్డి, ముత్యం వెంకన్న గౌడ్, మంద సుష్మ గౌడ్, గుండు సులోచన తదితరులు పాల్గొన్నారు.

# అల్పాహార పథకం విద్యార్థులకు వరం

### ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో(గర్ల్స్) సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన "ముఖ్యమంత్రి అల్పాహార పథకం" ను పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి అల్పాహార పథకంతో తరగతి గదిలో ఆకలి నివారించడం, పౌష్టికాహార లోపాన్ని తగ్గించడం, విద్యార్థుల ఆరోగ్యం,పెరుగుదలను మెరుగుపరచడం, విద్యార్థుల నమోదు పెంచడం, డ్రాపౌట్ రేటును తగ్గించడం, సాంఘీకరణను మెరుగుపరచడం ముఖ్య లక్ష్యమని వారు తెలిపారు. ఈ పథకం ద్వారా 1 నుంచి 10వ తరగతి చదువుతున్న 20 లక్షలకు పైగా విద్యార్థులు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం పేద పిల్లలకు వరమని చెప్పారు. దేశంలో ఇలాంటి అల్పాహార పథకం ఎక్కడాలేదన్నారు. ఇంగ్లిష్ మీడియంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగిందన్నారు. వెయ్యి గురుకులాలు ఉన్న ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ అన్నారు. ఆడపిల్ల చదువుకు తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రుల తరుపున సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఈ నెల 9న



మంత్రి కేటీఆర్ పరకాల పర్యటన సందర్భంగా సభాస్థలిని(పశువుల సంత) ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సభాస్థలి ఏర్పాటుపై నిర్వాహకులకు ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేవూరి విజయ్ పాల్ రెడ్డి, కౌన్సిలర్లు, మడికొండ సంపత్ కుమార్, ఎంపీపీ స్వర్ణలత, డీపీఓ జగదీష్, ఆర్డీవో శ్రీనివాస్, ఎంఈఓ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అంటే బీఆర్ఎస్‌కు వణుకు

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని



**వరంగల్ వాయిస్, మనుమకొండ :** ఇప్పటి వరకు ఒక్క డబుల్ బెడ్రూమ్ ఇవ్వని అసమర్థ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ అని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి విమర్శించారు. ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ కు ఎందుకంత భయమని, మంత్రి కేటీఆర్ వస్తున్నాడంటే ఇంత నిర్బంధమా ? అని ప్రశ్నించారు. ఎక్కడికక్కడ నగరమంతా పోలీసులతో పహారా పెట్టి, కాంగ్రెస్ పార్టీ నాయకులను హౌస్ అరెస్ట్ లు, రాత్రికి రాత్రి అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ లో పెడుతున్నారని మండిపడ్డారు. ఇది ప్రజాస్వామ్యమా ? లేకా రాజరికపు పాలనా అనుకుంటున్నారా ? అని దుయ్యబట్టారు. ఇది దుర్మార్గం, అక్రమం, మేము ఇలాంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. పోలీసులను అడ్డం పెట్టుకొని మంత్రులు, ఎమ్మెల్యే లు ప్రతిపక్ష నాయకుల గొంతులు నొక్కుతున్నారని ఫైరయ్యారు. నియోజకవర్గంలో ఒక్క ఇల్లు ఇవ్వని అసమర్థ ఎమ్మెల్యే ఎవరైనా రాష్ట్రంలో ఉన్నాడంటే, అది కేవలం వినయ్ భాస్కర్ మొదటి వరసలో ఉంటారని అన్నారు. ఎన్నికలు రాబోతున్న తరణంలో వినయ్ భాస్కర్ కేటీఆర్ ను పిలిచి కొత్త హామీలతో, శంకుస్థాపనల పేరుతో మరోసారి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి మోసపూర్తి నాయకుల మాటలు నమ్మవద్దని, అధికారం కోసం వీరు ఎంతకైనా తెగిస్తారని, తొమ్మిది నర సంవత్సరాలల్లో చేయనిది ఎప్పుడు ఏం చేస్తారో ప్రజలు, విద్యావంతులు మేధావులు గమనించాలని నాయిని రాజేందర్ రెడ్డి కోరారు.

## అక్రమ అరెస్ట్‌లను ఖండిస్తున్నాం

### బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కల్లూరి పవన్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మంత్రి కేటీఆర్ జిల్లా పర్యటన సందర్బంగా ముందస్తుగా బీజేపీ, బీజేవైఎం నాయకులను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కల్లూరి పవన్ అన్నారు. ఈ సందర్బంగా పవన్ మాట్లాడుతూ ముందస్తు అరెస్ట్ లు చేయకుండా కేటీఆర్ పర్యటన జరగదా అని ప్రశ్నించారు. హనుమకొండ జిల్లాకు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ వచ్చినప్పుడల్లా ఇలాంటి అక్రమ అరెస్ట్ చేయడం వలన రాష్ట్ర ప్రభుత్వం ఎంత భయపడుతుందో అర్థం అవుతుందన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో ప్రజలు వారి కోపాన్ని ఓటు రూపంలో చూపిస్తారని తెలిపారు. ఎన్నికలో ఇచ్చిన హామీని నెరవేర్చే వరకు బీజేవైఎం పోరాడుతుందని, ఎన్ని అక్రమ అరెస్ట్ లు చేసినా బీజేపీ, బీజేవైఎం నాయకులు భయపడర పేర్కొన్నారు. ఇప్పటికైనా ఇలాంటివి మానుకొని ఇచ్చిన హామీలను పూర్తి చేయాలనీ డిమాండ్ చేశారు.

## శిథిలావస్థలో అంగన్వాడీ కేంద్రం



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో అంగన్వాడీ భవనాన్ని శుక్రవారం మాజీ సైనికులు చింతకింది శివకృష్ణ, సీపీఎం మండల నాయకులు పరికి మధుకర్ పరిశీలించారు. బాలింతలతో వారు మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ అంగన్వాడీ భవనం పూర్తిగా శిథిలావస్థలో ఉందని, చిన్నపిల్లలు బాలింత తల్లులు అంగన్వాడీ కేంద్రానికి రావాలంటేనే భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులకు ఇలాంటి సమస్యలు కనబడవా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు స్పందించి తక్షణమే నూతన భవనాన్ని నిర్మించడం కోసం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకుంటే ప్రజలను ఏకం చేసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి స్వామి, అనుమాండ్ల రాజు, బాలింతలు తదితరులు ఉన్నారు.

# ఆరు గ్యారెంటీలపై ప్రజల్లో అపూర్వ స్పందన

**వరంగల్ వాయిస్, శాయంపేట :** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ కార్డులపై ప్రజల్లో అపూర్వస్పందన వస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. ప్రజలను మోసం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఇక నమ్మే పరిస్థితిలో లేరని ఆయన విమర్శించారు. ఇకనైనా వారు కాంగ్రెస్ పార్టీపై చౌకబారు విమర్శలు మానుకోవాలని హితవు పలికారు. శుక్రవారం మండలంలోని వసంతాపూర్, నేరేడుపల్లి గ్రామాలలో 6గ్యారంటీ కార్డులపై గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6గ్యారంటీ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పేద ప్రజల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాల గ్యారెంటీ కార్డులను పంపిణీ చేస్తూ వాటి గురించి ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. ఈ సంక్షేమ పథకాలతో ప్రజలలో మరి ముఖ్యంగా మహిళలు భూమిలేని నిరుపేదలలో కాంగ్రెస్ పార్టీపై వస్తున్న అపూర్వ స్పందన చూసి వరంగల్ జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి కాంగ్రెస్ పార్టీ ఇతర రాష్ట్రాలలో ఈ పథకాలు ఎందుకు ప్రవేశపెట్టడం లేదని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు 3 గంటల కరెంటు వస్తుందని చౌకబారు మాటలు మాట్లాడడం



సిగ్గుచేటన్నారు. ఏ రాష్ట్రమైనా ఆ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బట్టి సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, రైతులకు ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఇకనైనా బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలని, లేకుంటే రాబోయే రోజుల్లో ప్రజల చేతిలో గుణపాఠం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు ఎండీ వలి హైదర్, హింగే భాస్కర్, మండల నాయకులు దుబాసి కృష్ణమూర్తి, చింతల రవిపాల్, మారపల్లి కటయ్య, మోత్కూరి భాస్కర్, రాజు, దామోదర్, జగన్, పల్లెబోయిన శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

శుక్రవారం 06, అక్టోబర్ 2023
www.warangalvoice.net

# అల్పాహార పథకంతో మెరుగైన ఏకాగ్రత సాధ్యం



**వరంగల్ వాయిస్, మరిపెడ:** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సీఎం అల్పాహార పథకంతో పిల్లలకు పౌష్టికాహారం అందడంతో పాటు విద్యలో వారి ఏకాగ్రత మెరుగవుతుందని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ శశాంక మహబూబాబాద్ జిల్లాలోని మరిపెడ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానిక ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ తో కలిసి సీఎం అల్పాహార పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు మధ్యాహ్న భోజనంతో పాటు ఉదయం అల్పాహారం అందించాలని ప్రభుత్వం నిర్ణయించి సీఎం అల్పాహార పథకాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పిల్లల చదువుతో పాటు వారి శ్రేయస్సు గురించి శ్రద్ధ వహిస్తుందని తెలియజేశారు. విద్యా ప్రమాణాలు గణనీయంగా మెరుగు పరుస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు యూనిఫార్మ్, వర్క్ బుక్స్, నోట్ బుక్ లను ప్రభుత్వం పంపిణీ చేస్తుందని కలెక్టర్ తెలిపారు. గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలను గణనీయంగా పెంచి విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన వసతులను కల్పించడం జరుగుతుందన్నారు. పిల్లలకు పౌష్టికరమైన ఆహారం లభించడం వల్ల వారి శారీరక, మానసిక ఎదుగుదల సక్రమంగా జరుగుతుందని వివరించారు. ప్రతిరోజూ ప్రభుత్వ పాఠశాలలల్లో మధ్యాహ్న భోజనంతో పాటు అల్పాహారం అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, ఎంపీపీ గుగులోతు అరుణా రాంబాబు జడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్, మున్సిపల్ చైర్మన్ సింధూర కుమారి, వైస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, తహసీల్దార్ సైదులు, కమిషనర్ రాజు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరల పంపిణీ



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** మండలంలోని పాత మగ్దుంపురం గ్రామ సర్పంచ్ సుంకరి లావణ్య సాంబయ్య బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ బతుకమ్మ చీరలను సద్వినియోగం చేసుకొని బతుకమ్మ పండుగను సంతోషాలతో జరుపుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మేకల సదయ్య, గ్రామ కార్యదర్శి మహమ్మద్ శంషుద్దీన్, సీఏ సుంకరి రమ , గ్రామస్తులు షేక్ అక్బర్, షేక్ గురు, గ్రామపంచాయతీ సిబ్బంది మేకల రాజు, గద్దల స్వామి, యాకూబీ పాల్గొన్నారు.

## మండల అభివృద్ధిపై చర్చకు సిద్ధం



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** మండల అభివృద్ధి విషయంలో చెన్నారావుపేట మండలం కేంద్ర నడిబొడ్డున చర్చకు సిద్ధమని బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్, వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులకు సవాల్ చేశారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురువారం జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే దొంతి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత అయిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిపై ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేశారని వాటిని ఖండిస్తున్నామని అన్నారు. ఎన్నికలు వస్తున్నందునే ఎమ్మెల్యే కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపనలు చేస్తున్నారని మాట్లాడడం తగదని ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి ఈ మండల అభివృద్ధికి ఎమ్మెల్యే విశేషంగా కృషి చేశారని, మండలంలోని అన్ని గ్రామాల్లో లింక్ రోడ్లు,మిషన్ భగీరథ వాటర్ ట్యాంకులు,బిటి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యేదేనని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఈ మండలం నుంచి పెద్దికి ఎవరూ ఊహించని మెజార్టీ మండల ప్రజలు అందివ్వబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, జడ్పీ కో–ఆప్షన్ సభ్యులు ఎండీ రఫీ, సర్పంచ్ కుండె మల్లయ్య, మాజీ జడ్పీటీసీ జున్నుతుల రాంరెడ్డి, యువ నాయకులు కంది కృష్ణ చైతన్య రెడ్డి, ఎంపీటీసీలు దారావతు శ్రీను, గుండాల మహేందర్, గట్ల కృష్ణయ్య పాల్గొన్నారు.

## విద్యార్థులకు అల్పాహారంతో ఆరోగ్యం



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా సీఎం కేసీఆర్ అల్పాహార పథకానికి శ్రీకారం చుట్టారని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ లు అన్నారు. శుక్రవారం మండలంలోని మాటేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అల్పాహార పథకాన్ని ఎంపీపీ, జడ్పీటీసీలు ప్రారంభించారు. పాఠశాల హెచ్ఎం కొండేటి ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎంపీపీ, జడ్పీటీసీలు మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంతో చిన్నారుల ఆకలి తీరుస్తుండగా, ఇక నుంచి ఉదయం వేళలో అల్పాహారం అందించేందుకు నిర్ణయం తీసుకుందని తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ఈ పథకానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. వారం రోజుల పాటు రోజుకోక అల్పాహారం విద్యార్థులకు అందుతుందని తెలిపారు. విద్యార్థులకు చక్కటి బోధనతో పాటు పోషకాహారం అందించే దిశగా తెలంగాణ ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తుందన్నారు. తద్వారా నిరుపేద కుంటుంబాలకు చెందిన విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతో పాటు వారికి చదువు పట్ల ఏకాగ్రతను పెంచడంలో ఈ పథకం ఎంతగానో దోహదపడనుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఇట్టె శ్యామ్ సుందర్ రెడ్డి, సర్పంచ్ వల్లపు శోభ యాకయ్య, సీడీపీఓ హైమావతి, సూపర్ వైజర్ జలగం సునీత, ఉప సర్పంచ్ పినాకపాణి, పిఎసిఎస్ డైరెక్టర్ జనార్ధన్ రాజు, జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు లేగల వెంకట్ రెడ్డి, గ్రామ కార్యదర్శి నాగేష్, వార్డు సభ్యులు మహంకాళి అశోక్, ఉప్పలయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జంగా రాఘవరెడ్డి హౌస్ అరెస్ట్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నేడు మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా నిన్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిపై దాస్యం వినయ్ భాస్కర్, కేటీఆర్ లను ప్రశ్నిస్తే మమ్మల్ని హౌస్ అరెస్ట్ చేయడం దారుణమని డీసీసీబీ మాజీ చైర్మన్, కాంగ్రెస్ నేత జంగా రాఘవరెడ్డి మండిపడ్డారు. ప్రజాసామ్యంలో ప్రశ్నించే గొంతులను అణిచివేయాలని చూస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.

# సకల జనుల సంక్షేమమే లక్ష్యం

## ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**వరంగల్ వాయిస్, దామెర :** సకల జనుల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పరిపాలన కొనసాగుతున్నదని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం దామెర మండల కేంద్రంలో రూ.2కోట్ల 13లక్షలతో నూతనంగా నిర్మించిన తహశీల్దార్ కార్యాలయం, రూ.20లక్షలతో మహిళ భవనాన్ని ప్రారంభించారు. అలాగే మార్చి నెలలో కురిసిన అకాల భారీ వర్షాలకు పంట నష్టపోయిన 1583 మంది రైతులకు రూ.1కోటి 36లక్షలకు పైగా విలువ చేసే నష్టపరిహారం చెక్కులు చల్లా ధర్మారెడ్డి పంపిణీ చేశారు. రైతులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఏనాడూ గతంలో పరిపాలించిన ప్రభుత్వాలు రైతులకు నష్టపరిహారం చెక్కులు ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు. రైతు పక్షపాతి, రైతుల కష్టాలు తెలిసిన ముఖ్యమంత్రి కేసీఆర్అని పేర్కొన్నారు. అందుకే గత ప్రభుత్వాలు వ్యవసాయం దండగ అంటే, రైతులకు అండగా నిలిచి వ్యవసాయం పండుగలా నిర్వహించేలా చేసిన ఘనత సీఎం కేసీఆర్ దన్నారు.

### మహిళా భవనం ప్రారంభం ..

లాదెల్ల గ్రామంలో రూ.20లక్షలతో నూతనంగా నిర్మించిన మహిళ భవనాన్ని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, జడ్పీటీసీ, సర్పంచులు, ఎంపీటీసీలు, మహిళ సంఘాలు, అధికారులు, సొసైటీ, మార్కెట్ చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతులు, గ్రామస్తులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ సభకు తరలిన జనం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే డైనమిక్ లీడర్, దళిత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి నన్నపనేని నరేందర్ ఆధ్వర్యంలో ఖిలా వరంగల్ వాకర్స్ గ్రౌండ్ లో భారీ బహిరంగ సభ, పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలకు ముఖ్యఅతిథిగా వస్తున్న రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సభకు విజయవంతం చేసేందుకు భారీ జనం తరలివెళ్లారు. 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ రవి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, తరాల రాజమణి, ఎరకల మహేందర్, నాగమణిల ఆధ్వర్యంలో కార్యకర్తలు వెళ్లారు.

## ఆశా వర్కర్ల సమ్మెను ఉధృతం చేస్తాం




**వరంగల్ వాయిస్, వరంగల్ :** జిల్లా సీఐటీయూ ఆధ్వర్యంలో 12వ రోజు సమ్మె సందర్భంగా ఆశా వర్కర్లు వరంగల్ ఎంజీఎం సెంటర్ లో తమ డిమాండ్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని రాస్తారోకో చేశారు. ఈ ధర్నా కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకురాలు కాసు మాధవి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత 12 రోజుల నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్స్ కు కనీస వేతనాలు రూ.18000 ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, హెల్త్ కార్డులను ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం ఐదు లక్షలు ఇవ్వాలని పలు డిమాండ్లతో సమ్మె చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆశా వర్కర్ల డిమాండ్లను పరిష్కరించాలి, లేకుంటే ఈ సమ్మెను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి సింగారబాబు, ఆశా వర్కర్స్ లీడర్లు రాణి, వజ్ర, పద్మ, వనమాల, శ్రీదేవి, రాధిక, సునీత, పూల రాజేశ్వరి, సీఐటీయూ నాయకులు ఎండీ సాజియా, గున్నాల ప్రభాకర్, ఉపేందర్, సరిత, యాకూబ్ పాషా, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు ఆదాయం సర్టిఫికెట్.?




**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండల కేంద్రంలో ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలకు ఆదాయం సర్టిఫికెట్ ఇవ్వడాన్ని నిరసిస్తూ ఎబీఎస్ఎఫ్, డీవైఎఫ్ఐ, బీఎస్ఎస్ నాయకులు తహసీల్దార్ కు వినతి పత్రం అందించారు. సంఘ నాయకులు మాట్లాడుతూ ఎంక్వయిరీ చేయకుండా ఎలా సర్టిఫికెట్ ఇస్తున్నారని తహసీల్దార్ ను అడగగా ఎవరికీ ఇచ్చామో చెప్తే వాళ్ళ సర్టిఫికెట్ తీసేస్తామని అనడం ఏంటన్నారు. ఎంక్వయిరీ చేసి ఇవ్వాల్సిన బాధ్యత రెవిన్యూ అధికారులదని మేము చెప్తే తీసేయడం ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఆదాయం సర్టిఫికెట్ ఇవ్వడం వెనుక ఎమ్మెల్యే హస్తం ఉందన్నారు. అక్రమంగా ఆదాయ సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసిన అధికారులను త్వరగా సస్పెండ్ చేయాలని కోరారు. ప్రభుత్వాన్ని మోసం చేస్తూ ఆదాయం సర్టిఫికెట్ పొందిన కుటుంబాలను గుర్తించి వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎస్ వ్యవస్థాపకుడే మారపెల్లి క్రాంతికుమార్, ఏబీఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్, బీఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు మొగ్గం సుమన్, డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మంద సురేష్ పాల్గొన్నారు.

## సిరికొండ ఆధ్వర్యంలో వీధిలైట్ల ఏర్పాటు



**వరంగల్ వాయిస్, చిట్యాల :** మండలంలోని అందుకు తండా గ్రామపంచాయతీ పరిధిలో గల అన్ని వాడలలో శుక్రవారం నాడు తెలంగాణ తొలి శాసన సభాపతి ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి స్పెషల్ గ్రాండ్ ద్వారా 240 వీధిలైట్లను ఏర్పాటు చేయించారు. గ్రామ సర్పంచ్ సిద్ధంకి భాస్కర్ ఆధ్వర్యంలో గ్రామస్తులు గ్రామంలోని వీధిలైట్ల పరిస్థితిని ఆయన దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి 240 వీధిలైట్లను ఆయన గ్రామానికి అందించారు. ఇంతకాలం చీకట్లో కాలం వెళ్లదీసిన తమ గ్రామానికి వెలుగులు ప్రసాదించిన మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిద్దంకి భాస్కర్, ఉప సర్పంచ్ హట్కర్ రజిత, ఎంపీటీసీ సభ్యులు భూక్య సుజాత, రాజ్ నాయక్, గ్రామ వార్డు సభ్యులు భూక్య మోహన్, సంగ రాజేందర్, దురిశెట్టి శాంతా సుభాష్, అనబోయిన సారయ్య, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## జనార్ధనాచారికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు




**వరంగల్ వాయిస్, మరిపెడ :** ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా లయన్స్ ఇంటర్నేషనల్ పూర్వ వరంగల్ జిల్లా వారిచే జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును మరిపెడ ఉన్నత పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు నందిగామ జనార్ధనాచారి వరంగల్ లో జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ వెంకటేశ్వరరావు, పూర్వ గవర్నర్ల చేతుల మీదుగా స్వీకరించారు. విద్యారంగంతో పాటు ఆధ్యాత్మిక రంగంలోను, తెలుగు లఘు కవితా ప్రక్రియ రంగంలోను విశిష్ట కృషి చేసినందుకు గాను ఈ అవార్డును వారు అందుకున్నారు. జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు స్వీకరించిన సందర్భంగా జనార్ధన చారిని ప్రధానోపాధ్యాయులు అనంతరావు, ఉపాధ్యాయులు రమేష్ రెడ్డి నెహ్రూ, శంకర్ నాయక్ స్వప్న, ప్రకాష్, లెనిన్, శ్రీలత సారయ్య, జహెదా, సురేష్ బాబురావు, నబి సాహెబ్, శౌరీలు అభినందించారు.

## పాలకుర్తిలో పోటీలో జనసేన అభ్యర్థి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** పాలకుర్తి నియోజక వర్గ జన సేన పార్టీ ఇంచార్జి వెల్తూరి నగేష్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక పట్టణ విశ్రాంతి భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎన్నికల లో ముప్పై రెండు నియోజక వర్గాలు పోటీ చేస్తుందని అధికారికంగా ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా పాలకుర్తి నియోజక వర్గం నుంచి తనను పోటీ చేయాలని ఆదేశించడం జరిగింది. ముప్పై రెండు స్థానాలలో పాలకుర్తి నియోజకవర్గం కూడ అధికారికంగా ప్రకటించారు. పాలకుర్తి నియోజక వర్గంలోని అన్ని గ్రామాలలో ప్రచారం త్వరంలో ప్రారంభిస్తామని, ఈ నెలలో ఒక బహిరంగ సభ కూడా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జన సేన పార్టీ మండల అధ్యక్షుడు కొండ్లె ఉమేష్, ఉపాధ్యక్షుడు పోరండ్ల సందీప్, డివిజన్ ఉపాధ్యక్షుడు జలకం శివ కుమార్, డివిజన్ ప్రధాన కార్యదర్శి చింతల మధు, పెద్దవంగర జన సేన పార్టీ మండల అధ్యక్షుడు కసరబోయిన రాజశేఖర్, ఉపాధ్యక్షుడు గద్దల అశోక్, తొర్రూర్ మండల యువ నాయకులు వాంకుడోత్ పవన్ కళ్యాణ్, గంధం మురళి, జాలిగామ శోభన్ పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థను విస్మరించిన పాలకులు




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను పూర్తిగా విస్మరించాయని, ఈ నెల 17, 18, 19వ తేదీల్లో హనుమకొండ జిల్లా హసన్ పర్తిలో జరగనున్న ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర స్థాయి విద్య, వైజ్ఞానిక, సైద్ధాంతిక, రాజకీయ శిక్షణ తరగతులను విద్యార్థి లోకం విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు హసన్ పర్తి మండలం ఎర్రగట్టు గుట్టలోని మిత్ర ఏసీ కన్వెన్షన్ హాల్ లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించి అనంతరం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర స్థాయి విద్య, వైజ్ఞానిక, సైద్ధాంతిక రాజకీయ శిక్షణ తరగతుల గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు విద్యార్థుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తూ విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్య కాషాయీకరణ, విద్య ప్రైవేటీకరణ చేస్తూ నూతన జాతీయ విద్యా విధానాన్ని(ఎన్ఈపీ) తీసుకొచ్చి విద్యా వ్యవస్థ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, అదేవిధంగా ప్రధాని మోడీ తెలంగాణ విభజన హామీల్లో ఉన్న విద్యాసంస్థలను తెలంగాణకి కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తున్నాడని అన్నారు. జిల్లాకు నవోదయ పాఠశాల, కేంద్రీయ విద్యాలయాలు, ఐఐటీ, ఐఐఎం లాంటి అనేక విద్యాసంస్థలు రాష్ట్రానికి కేటాయించకుండా తెలంగాణ విద్యార్థుల పట్ల కక్ష్యపూరితంగా వ్యవహారిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదన్నారు. పరీక్షల నిర్వహణలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందని, గ్రూప్ 1 పరీక్షలు రెండు సార్లు రద్దు కావడం టీఎస్పీఎస్సీ, రాష్ట్ర ప్రభుత్వం చేతగాని తనానికి నిదర్శనమని అన్నారు. నేటి నుంచి ప్రారంభించిన బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ రాష్ట్ర వ్యాప్తంగా 26370 ప్రభుత్వ పాఠశాలు ఉంటే కేవలం 119 పాఠశాల్లో ప్రారంభించడం ఎన్నికల ఎత్తుగడే తప్ప విద్యార్థులపై నిజంగా చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ప్రభుత్వాలు ఆవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై ఈ నెల 17, 18, 19 తేదీల్లో మిత్ర ఎసీ కన్వేషన్ హాల్ లో జరిగే రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతుల్లో చర్చించి భవిష్యత్ విద్యార్థి ఉద్యమ కార్యచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ తరగతులకు రాష్ట్ర నలుమూల నుంచి ఎంపిక చేయబడిన విద్యార్థి ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. ఈ శిక్షణ తరగతుల జయప్రదానికి విద్యావంతులు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులు, విద్యార్థులు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఉట్కూరి ప్రణీత్ గౌడ్, బాషబోయిన సంతోష్, వరంగల్ జిల్లా కార్యదర్శి ల్యాదల్ల శరత్, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ నాయక్, జిల్లా నాయకులు కసరబోయిన రవితేజ, వేల్పుల చరణ్ యాదవ్, నాయకులు సవారి నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో గురువులది అత్యున్నత స్థానం

### లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ వెంకటేశ్వరరావు




**వరంగల్ వాయిస్, వరంగల్ :** సమాజంలో గురువులది అత్యున్నతమైన స్థానమని లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320 ఎఫ్, జిల్లా గవర్నర్ ఎన్ వెంకటేశ్వరరావు అన్నారు. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం అక్టోబర్ 5 సందర్భంగా గురువారం రాత్రి బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ లో లయన్స్ క్లబ్ అఫ్ థౌజండ్ ఫిల్లర్స్ ఆతిథ్యంతో డీసీ ఫర్ టీచర్స్ హనరింగ్ లయన్ చిర్ర ఉపేందర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తి నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు సమాజానికి మార్గ నిర్దేశకులు అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మారుమూల ప్రాంతాలలో సేవలందిస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులను లయన్స్ క్లబ్ శాఖలు గుర్తించిన వందమంది ఉత్తమ ఉపాధ్యాయులకు శాలువా, మెమెంటో, సర్టిఫికేట్ తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ప్రోగ్రాం చైర్ పర్సన్ గా లయన్ నరహరి సుధాకర్ రెడ్డి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వీడీ జి వన్ లయన్ వెంకటరెడ్డి, వీడీ జీ టు డాక్టర్ కె చంద్రశేఖర్ ఆర్య, ఫాస్ట్ గవర్నర్స్ పోకల చందర్, రాజిరెడ్డి, సుధాకర్ రెడ్డి, లక్ష్మి నరసింహ రావు, శ్రీనివాస రావు , జాన్ బన్నీలతో పాటు థౌజండ్ ఫిల్లర్స్ లయన్స్ క్లబ్ నాయకులు బి.నవీన్ కుమార్, కే.రాజకుమార్, పరికిపండ్ల వేణు, టి.నరేందర్, జె.అంజిరెడ్డి, జె.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మాస్టర్ ఆఫ్ సెర్మనిగా వేణుమాధవ్ వ్యవహరించారు. టయ్యాల శ్రీధరాచార్యులు, ఆర్తి పరాంకుశం, సాంబమూర్తి , ప్రొఫెసర్ గడ్డం వెంకన్న, వెంకటరం రెడ్డి, గట్టు రాధిక, గడ్డం మాధవి సత్కారం అందుకున్నవారిలో ఉన్నారు. సీహెచ్ రమణారెడ్డి, వనం గోపాల్ రావు, కే.రాంగోపాల్ రెడ్డి, చంద్రగిరి ప్రసాద్ తదితర క్యాబ్ నెట్ నాయకులు, ఆర్సీలు పాల్గొన్నారు.

## సామాజిక అసమానతలపై కేవీపీఎస్ నిరంతర పోరాటాలు




**వరంగల్ వాయిస్, నడికూడ :** సమాజంలో సామాజిక అసమానతలపై నిరంతరం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) పోరాటాలు చేస్తుందని కేవీపీఎస్ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద సంపత్ అన్నారు. శుక్రవారం నడికూడ మండల కేంద్రంలో కేవీపీఎస్ 25వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా ఉపాధ్యక్షుడు దూడపాక రాజేందర్ అధ్యక్షతన కేవీపీఎస్ నడికూడ మండల కార్యదర్శి సంఘాల సురేష్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంద సంపత్ మాట్లాడుతూ వేల సంవత్సరాలుగా దళితులు ఓవైపు సామాజిక అణిచివేత, మరోవైపు ఆర్థిక దోపిడీకి గురవుతున్నరాని, అట్టడుగు పొరల్లో జీవిస్తున్న వారి జీవితాల్లో నేటికీ ఆశించిన మార్పు రాలేదన్నారు. సమాజాభివద్ధికి తమ శ్రమను ధారపోస్తున్న వారికి ప్రకతి వనరుల్లో సహజ సమాన న్యాయాన్ని పొందలేకపోతున్నారు. అవమానంతో పాటు ఆకలి, దుర్భర దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నారు. ఈ కాలంలోనూ కులవివక్ష, అంటరానితనం పల్లెల్లో ప్రత్యక్షంగా, పట్టణాల్లో పరోక్షంగా నిరాటంకంగా కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. భూమి, నీరు, గాలి, వెలుగు సమస్త ప్రజలకు సమాన హక్కుగా ఉండనంత కాలం ఈ అసమానతలు నీడలా వెంటాడుతూనే ఉంటాయన్నారు. కులవివక్ష దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాలు, హత్యలు, సాంఘిక బహిష్కరణలు, కుల దురహంకార హత్యలు రాష్ట్రంలో ఏదో మూల ప్రతిరోజు దర్శనమిస్తున్నాయి అన్నారు. విద్యా, వైద్యం, ఉపాధి దళితులకు అందని ద్రాక్షలా మారాయి. సరళీకరణ, ప్రయివేటీకరణ విధానాల వల్ల రిజర్వేషన్లు కోల్పోవడంతో ఉన్న కొద్దిపాటి అవకాశాలు చేజారుచున్నాయన్నారు. అలాగే నడికూడ గ్రామంలో కూడా నేటికి అసమానతల రూపంలో జెండా గద్దె కట్టుకోడానికి కూడా ఆటంకాలు ఎదురయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. నేటికి అసమానతలు ఉన్నాయి అనడానికి ఇదే నిదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో దుప్పటి సుమన్, దుప్పటి అనిల్, దుప్పటి కిస్టోఫెర్, రాజయ్య, అల్లూరి మోగిలి, రవి, సంఘాల ప్రసాద్, రాజు, ఏలీయా, జోసఫ్, శ్రీకాంత్, రవి, చేరాలు, సుమన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ వాయిస్ Evening Daily
శుక్రవారం 06, అక్టోబర్ 2023
www.warangalvoice.net

# కేసీఆర్ పాలనలో అభివృద్ధి పరుగులు



**వరంగల్ వాయిస్, రేగొండ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం ప్రజల వద్దకే చేరాలని ధ్యేయంతోనే కొత్త మండలాలను, గ్రామా పంచాయతీలుగా ఏర్పాటు చేసి సుపరిపాలన అందిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నూతన మండలం గోరికొత్తపల్లి, జగ్గయ్యపేట సుల్తాన్పూర్ గ్రామాలలో సుమారు కోటి రూపాయల వ్యయంతో పాటు, జంషెడ్ బేగ్ పెట్ -గోరి కొత్తపల్లి హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కోసం రూ.3కోట్ల 13 లక్షల వ్యయంతో నిర్మించే బ్రిడ్జికి, గోరికొత్తపల్లి మండల కేంద్రంలో నిర్మించ తలపెట్టిన తహసీల్దార్ కార్యాలయానికి రు.140 లక్షల వ్యయంతో భవన నిర్మాణాలకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, కలెక్టర్ భవిష్ మిశ్రా, ఆర్డీవో రమాదేవి, అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎమ్మార్వో రవికుమార్‌లతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ముందుగా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గోరికొత్తపల్లి మండలంలోని జగ్గయ్యపేట గ్రామంలో మన ఊరు మన బడి ద్వారా పాఠశాల అదనపు గదులను, డిజిటల్ తరగతులను ప్రారంభించిన, అనంతరం పాఠశాలలో జరిగిన సమావేశంలో స్థానిక సర్పంచి పాత పెల్లి సంతోష్ అధ్యక్షతన సమావేశంలో ఎమ్మెల్యేగండ్ర వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమం కోసం పరుగులు పెట్టిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందన్నారు. ఎసమావేశం అనంతరం ప్రజాప్రతినిధులతో కలిసి జగ్గయ్యపేట గ్రామంలో రూ.50లక్షలతో ప్రధాన రహదారి వెంట సైడ్ డ్రైన్ ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గోరికొత్త పల్లి మండల కేంద్రంలో రూ.140లక్షలతో నూతన తహశీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి జిల్లా కలెక్టర్ భావేశ్ మిశ్రా గారితో కలిసి ప్రారంభించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ50 సంవత్సరాల నుంచి జరుగుతున్న భూ సమస్యను కొత్త సంవత్సరం లోపు అందరికీ పరిష్కారం అయ్యేలా తన వంతు కృషి చేస్తానని, మండలం ఏర్పడిన నుంచి16 మంది రైతులకు పట్టాలను అందించడం పట్ల ఎమ్మెల్యే గండ్ర సహకారం కూడా ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షులు రైతు సమన్వయ సమితి కన్వీనర్ మటిక సంతోష్, స్థానిక సర్పంచ్ సూదనబోయినరజిత,ఎంపిటిసి ఎంఏహమీద్, రేగొండ ఎంపీపీ పున్నం లక్ష్మీ రవి, జడ్పీటీసీ సాయిని విజయ ముత్యం, ఆర్డీఓ రమాదేవి, అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, గోరి కొత్తపల్లి మండలం ఎమ్మార్వో రవికుమార్,ఆర్ఐ ఎండీ అంకుష్, గ్రామ కమిటీ అధ్యక్షులు రఘు సాల తిరుపతి,రేగొండ టౌన్ ప్రెసిడెంట్ కొలెపాక బిక్షపతి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి,జగ్గయ్యపేట సర్పంచ్ పాత పెల్లి సంతోష్,గాంధీనగర్ సర్పంచ్ దండబోయిన సంతోష్, నిజాం పల్లె సర్పంచ్ మారెల్లి ఇంద్ర బాపిరెడ్డి, ఎంపీటీసీ సందెల స్వప్న, రాంబాబు, జిల్లా వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ కానుగంటి శ్రీనివాస్,గ్రామ కమిటీ అధ్యక్షుడు చింతం కిరణ్, యూత్ నాయకులు విష్ణు, యాదవ్, నాయకులు నిమ్మల రాజు, నరెడ్ల కుమారస్వామి, గండ్ర యువసేన అధ్యక్షుడు సూదనబోయిన సుమన్, సుల్తాన్పూర్ సర్పంచ్ అంబాల చందుగౌడ్, ఎంపీటీసీ గండు కుమార్ గౌడ్, ఎంపీడీవో సురేందర్ గౌడ్, ఏపీఎంగడ్డం రాంప్రసాద్ వివిధ నాయకులు పాల్గొన్నారు.

## ఇద్దరి గంజాయి నిందితుల అరెస్ట్




**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** ఇద్దరు గంజాయి తరలిస్తున్న నిందితులను భూపాలపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. నిన్న సాయంత్రం భూపాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు వేరు వేరు ప్రదేశాలలో 5ఇన్ క్లైన్ మైన్ పరిధిలో ఒకరిని, జయశంకర్ పార్క్ దగ్గర గల భారత్ గ్యాస్ గోదాం వద్ద మరోకరిని అదుపులోకి విచారించగా వారి వద్ద 7.44 కేజీల ఎండు గంజాయి పట్టుబడింది. దీంతో వారిని అదుపులోకి తీసుకొని రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు కంది సాయిచరణ్, మందల కల్యాణ్ గా గుర్తించి వీరిని జ్యుడిషియల్ రిమాండ్ కు తరలించినట్లు జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్ తెలిపారు. మరో నిందితుడు తోట పవన్ పరారీలో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. పట్టుబడిన గంజాయి విలువ రూ. 1.86 లక్షలు ఉంటుందని ఎస్పీ విలేకరు సమావేశం ఏర్పాటు చేసి వెల్లడించారు. గంజాయి నిర్మూలనే లక్ష్యంగా భూపాలపల్లి పోలీసులు పనిచేస్తున్నారని చెప్పారు. ఈ క్రమంలోనే భూపాలపల్లి డీఎస్పీ ఏ.రాములు ఆధర్యంలో ఈ గంజాయిని భూపాలపల్లి సీఐ ఏ.రాంనర్సింహారెడ్డి , ఎస్సైలు సీహెచ్ శ్రావణ్ కుమార్, జి.సంధ్యారాణి, డి.స్వప్నకుమారి, వారి సిబ్బంది పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ గంజాయి, ఇతర డ్రగ్స్ సంబంధిత సమాచారాన్ని ప్రజలు, యువత పోలీసులకు తెలపాలని కోరారు.

## విద్యార్థులు తమ లక్ష్యాన్ని చేరుకోవాలి



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** విద్యార్థులు లక్ష్యాన్ని చేధించేలా వినూత్నంగా భూపాలపల్లి శాసనసభ్యుడు గండ్ర వెంకటరమణారెడ్డి నూతన కార్యక్రమానికి ఒరవడి చుట్టారు. జిల్లాలోని 6వ తరగతి నుంచి పదో తరగతి వరకు ఉన్న 8000మంది పై చిలుకు విద్యార్థులకు వారి నైపుణ్యం, జీవితంలో వాళ్ళు కావాలనుకున్న లక్ష్యాన్ని ముందుగా అడిగి తెలుసుకొని వారి లక్ష్యాలతో కూడిన బ్యాడ్జిలను శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని జంగేడు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాతో కలిసి అందించారు. జిల్లాలో ఉన్న విద్యార్థులు వారి లక్ష సాధనలో ఉండాలని కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే గండ్ర తెలిపారు. ఉపాధ్యాయులు పాఠశాలలలో పిల్లలకు తమ లక్ష్యానికి సంబంధించిన విషయాలపై పరిజ్ఞానం కల్పిస్తూ ప్రత్యేక తరగతులు నిర్వహించాలని కోరారు. అనంతరం జిల్లా 100 పడకల దవాఖానలో రూ.37లక్షలతో నిర్మించిన పేషేంట్ షెడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# మహిళా ప్రొఫెసర్లపై వీసీ, రిజిస్ట్రార్ వివక్ష

### అకుటా జనరల్ సెక్రెటరి డాక్టర్ మామిడాల ఇస్తారి

**వరంగల్ వాయిస్, కేయూ :** టీచర్లపై వివక్ష, వ్యక్తిగత కక్షలకు పాల్పడుతున్న కేయూ వీసీ, రిజిస్ట్రార్ లు తమ వైఖరి మార్చుకోవాలని అసోసియేషన్ ఆఫ్ కాకతీయ యూనివర్సిటీ టీచర్స్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మామిడాల ఇస్తారి కోరారు. పదవీ కాలం ముగిసినా గత రెండేళ్ళ నుంచి ఇష్టారాజ్యంగా అధికారులు పాలన కొనసాగించడం సిగ్గుచేటన్నారు. ఈ మేరకు శుక్రవారం యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ టి.శ్రీనివాస్ రావును కలిసి టీచర్ల సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డా. మామిడాల ఇస్తారి మాట్లాడుతూ, యూనివర్సిటీలో చట్టబద్ధంగా రావాల్సిన హెడ్, చైర్మన్ బోర్డు ఆఫ్ స్టడీస్, డీన్లు మరియు ప్రిన్సిపాల్ పదవులు సీనియారిటీ ప్రకారం కాకుండా వీసీ, రిజిస్ట్రార్ లు తమ ఇష్టానుసారంగా ఇస్తూ టీచర్లను అవమానపరుస్తున్నారని అన్నారు. వీసీ, రిజిస్ట్రార్ లు వ్యక్తిగత కక్షలకు పాల్పడుతూ టీచర్లను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు, బాటనీ విభాగంలో వున్న రెగ్యులర్ టీచర్ ను విభాగ అధిపతిగా నియమింపకపోవడంతో సదరు టీచర్ హైకోర్టుకు వెళ్ళవలసి వచ్చిందని, యూనివర్సిటీలో వున్న సమస్యలన్నీ కోర్టులోనే తేల్చుకొనే విధంగా అధికారులు ప్రవర్తిస్తున్నారని అన్నారు. తనను విభాగ అధిపతిగా నియమించాలని రిజిస్ట్రార్ కు ఇచ్చిన వినతిపత్రాన్ని ఆమోదించాలని ఇచ్చిన హకోర్టు ఉత్తర్వులతోనయినా కేయూ అధికారులు మేల్కొనాలని అన్నారు. సోశాలజీ విభాగం అధిపతిగా, చైర్మన్ బోర్డ్ ఆఫ్ స్టడీజ్ గా కొందరినే ఎక్కువకాలం ఉంచుతూ పదవీ కాలం పూర్తయినా కూడా మరొక ప్రొఫెసర్ కు హెడ్ లేదా బీ.వో.ఎస్. చైర్మన్ ఇవ్వకపోవడం దారుణం అని అన్నారు. ఆ విభాగంలో పనిచేస్తున్న మహిళా టీచర్ ను సంప్రదించకుండానే చైర్మన్, బోర్డ్ ఆఫ్ స్టడీజ్ పదవి ఇవ్వడానికి ఎందుకు నిరాకరించారని ప్రశ్నించారు. వెంటనే రొటేషన్ పద్ధతిలో వచ్చే పదవులలో ఆ యా టీచర్లను నియమించి టీచర్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం అందజేసారు.

## 10న నిట్ 65వ వ్యవస్థాపక దినోత్సం



**వరంగల్ వాయిస్, వరంగల్ నిట్ :** నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ 65వ ఇన్‌స్టిట్యూట్ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఈ నెల 10న జరుపుకుంటోంది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, వరంగల్, గతంలో రీజనల్ ఇంజినీరింగ్ కాలేజీగా పిలువబడింది. దీనిని 1959లో స్థాపించారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఈ ఇన్‌స్టిట్యూట్‌కు 1959, అక్టోబర్ 10న శంకుస్థాపన చేశారు. దేశంలోని 31 నిట్ లలో మొదటిది నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్. ఈ కార్యక్రమానికి హైదరాబాద్‌లోని న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ చైర్మన్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ డాక్టర్ కోమల్ కపూర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ, స్పేస్, డిఫెన్స్ డిపార్ట్‌మెంట్‌ల వ్యూహాత్మక అనువర్తనాల కోసం వివిధ రకాల ట్యూబ్‌ల తయారీ సరఫరాలో డాక్టర్ కపూర్ కీలక పాత్ర పోషించారు.

## ఆశా కార్యకర్తల రాస్తారోకో



**వరంగల్ వాయిస్, కాటారం:** తమ డిమాండ్ల సాధన కోసం చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షలతో పాటు శుక్రవారం ఆశ కార్యకర్తలు రాస్తారోకో నిర్వహించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రం గారె పల్లిలో అంబేద్కర్ విగ్రహం వద్ద రాస్తారోకో నిర్వహించారు. తమకు జీతాలు పెంచాలని, సంబంధం లేని పనులను తమ చేత చేయించవద్దని తదితర డిమాండ్లతో ఆశా కార్యకర్తలు 12రోజులుగా నిరాహార దీక్షలు చేస్తున్నారు. ఇప్పటికైనా తమ సమస్యలను పరిష్కరించాలని ఆశ కార్యకర్తలు నినాదాలు చేస్తూ ప్రభుత్వాన్ని కోరారు.

## కోతుల నుంచి ఉపశమనం



**వరంగల్ వాయిస్, దేవరుప్పుల :** మండలంలో గత కొన్ని సంవత్సరాలుగా కోతులు గ్రామాలలో ప్రజలకు,రైతులకు కంటి మీద కునుకు లేకుండా పంటలు నాశనం చేస్తున్నాయి. అందులో భాగంగానే కోతుల స్వైరవిహారంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గమనించిన బీఆర్ఎస్ దేవరుప్పుల మండల నాయకుడు ఏల సోమ సుందర్ ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తన సొంత ఖర్చులతో 'రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు' ఆదేశాల మేరకు తిరుపతి నుంచి కోతులను పట్టే బృందాన్ని మండల కేంద్రానికి పిలిపించి కోతులను పట్టే కార్యక్రమం ప్రారంభించారు. శుక్రవారం దేవరపుల గ్రామంలో పట్టిన కోతులను సందర్శించిన ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఉషా దయాకర్ రావు సుందర్ ను అభినందించారు. మండలంలోని దేవరుప్పుల, కామారెడ్డిగూడెం, గొల్లపల్లి, మన్ పహడ్ గ్రామాలలో కోతులను పట్టిస్తున్నట్లు తెలిపారు.

## పాత ముగ్ధుంపురం చెన్నారావుపేట మండలంలో విలీనం

**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** నర్సంపేట మండలంలో ఉన్న పాత ముగ్ధుంపురం గ్రామాన్ని చెన్నారావుపేట మండలంలో విలీనం చేస్తున్నట్లు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని చెన్నారావుపేట తహసిల్దార్ ఫణికుమార్ తెలిపారు. నర్సంపేట మండలంలో ఉన్న పాత ముగ్ధుంపురం గ్రామాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీఓ ఎంఎస్ నంబర్ 149 ద్వారా చెన్నారావుపేట రెవెన్యూ మండలంలో కలుపుతూ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్‌మిట్టల్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన వివరించారు. నర్సంపేట మండలం నుండి చెన్నారావుపేట మండలంలో పాత ముగ్ధుంపురం కలవడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.


వరంగల్ వాయిస్ సినిమా
శుక్రవారం 06, అక్టోబర్ 2023
7



# వినోదాత్మకంగా రూల్స్‌రంజన్


## థియేటర్లలో విడుదలకు సిద్ధం

కిరణ్ అబ్బవరం, నేహా శెట్టి జంటగా నటించిన మచ్ అవైటెడ్ మూవీ 'రూల్స్ రంజన్'. సుప్రసిద్ధ నిర్మాత ఎ.ఎం.రత్నం తనయుడు రత్నం కృష్ణ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. స్టార్ లైట్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై మురళీ కృష్ణ వేమూరి, దివ్యాంగ్ లావానియా నిర్మించారు. పూర్తి వినోదాత్మకంగా రూపొందిన ఈ సినిమా అక్టోబర్ 6న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ నేపథ్యంలో గురువారం విలేఖర్లతో ముచ్చటించిన దర్శకుడు రత్నం కృష్ణ చిత్రానికి సంబంధించిన పలు విశేషాలను పంచుకున్నారు. కొందరు హీరోలకు కథలు వినిపించినా కూడా మీ ఓన్ ప్రొడక్షన్ హౌస్ లో అయితే చేద్దాం అనేవాళ్ళు. అలాగే మధ్యలో నాన్నగారు నిర్మించిన పలు సినిమాల ప్రొడక్షన్ బాధ్యతలు చూసుకున్నాను. ఇలా పలు కారణాల వల్ల దర్శకుడిగా ఎక్కువ సినిమాలు చేయలేకపోయాను. ఆలస్యంగా, అప్పటికప్పుడు విడుదల చేయడం వల్ల తెలుగు ప్రేక్షకులకు కావల్సినంత చేరువ కాలేదు. అయితే తెలుగు సినిమా అయినప్పటికీ విడుదల రోజు చెన్నై నుంచి దాదాపు 50 ఫోన్లు వచ్చాయి సినిమా బాగుందని. ఆ తర్వాత తమిళ్ లో డబ్ చేసి విడుదల చేస్తే మంచి రెస్పాన్స్ వచ్చింది. ప్రేక్షకులు కూడా వినోదమే కోరుకుంటున్నారు. అందుకే ఇప్పుడు రూల్స్ రంజన్ తో అవుట్ అండ్ అవుట్ ఎంటర్టైనర్ చేశాను. ఫస్టాఫ్ యూత్ ఫుల్ గా, సెకండాఫ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా ఉంటుంది. సినిమా ఆద్యంతం వినోదభరితంగా హాయిగా నవ్వుకునేలా ఉంటుంది. నా ఫ్రెండ్స్ కొందరు ఎస్.ఆర్. కళ్యాణ మండపం సినిమా చూసి కిరణ్ పేరు సూచించారు. అయితే కిరణ్ అప్పటికే పలు కమిట్ అయ్యి ఉండటంతో నన్ను కలిసి ఈ సినిమా చేయలేనని చెప్పేద్దాం అనుకున్నారట. కానీ కథ విన్నాక ఆయనకు బాగా నచ్చడంతో సినిమా చేస్తానన్నారు. నేను కూడా ఆయన కోసం వెయిట్ చేసి సినిమా పూర్తి చేశాను. కిరణ్ మంచి క్రియేటర్. మా ఇద్దరికీ బాగా సింక్ అయిందన్నారు.



# ఒకటి కాదు.. రెండు

## సలార్ మూవీపై పెరుగుతున్న క్రేజీ



ప్రభాస్ హీరోగా ప్రశాంత్ నీల్దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ యాక్షన ఎంటర్‌టైనర్ 'సలార్' . హోంబలే ఫిల్మ్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని రెండు పార్టులుగా విడుదల చేయడానికి రంగం సిద్ధమైన సంగతి తెలిసిందే! పలు వాయిదాల తర్వాత ఈ చిత్రం తేదీని ప్రకటించారు నిర్మాతలు. డిసెంబర్ 22న పాన ఇండియా స్థాయిలో ఈ చిత్రం విడుదల కానుంది. తాజాగా ఈ సినిమా ట్రైలర్ విషయమై ఓ వార్త నెట్టింట వైరల్ అవుతోంది. సినిమా వాయిదా పడినా కనీసం ట్రైలర్ అయినా సమయానికి రిలీజ్ చేయాలని ఫ్యాన్స కోరుతున్నారు. దీంతో 'సలార్'కు రెండు ట్రైలర్లను విడుదల చేయాలని మేకర్స్ భావిస్తున్నారట. అక్టోబర్ 23న ప్రభాస్ పుట్టిన రోజు సందర్భంగా ఒక ట్రైలర్‌ను విడుదల చేయడానికి సర్వం సిద్ధం చేస్తున్నారట. అలాగే నవంబర్ చివర్లో మరో ట్రైలర్‌ను తీసుకురావడానికి ప్లాన చేస్తున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన పోస్టులు ఎక్స్ (ట్విట్టర్)లో హల్‌చల్ చేస్తున్నాయి. అయితే దీనిపై నిర్మాణ సంస్థ అధికారిక ప్రకటన ఇవ్వాల్సి ఉంది. ఇప్పటికే సలార్' టీజర్ ఎంతగా సంచలనం సృష్టించిందో తెలిసిందే! హీరోని ఎలివేట్ చేస్తూ టీనూ ఆనంద్ చెప్పిన సింపుల్ ఇంగ్లీష్ డైలాగ్స్ ప్రేక్షకుల్ని ఎంతగానో అలరించాయి. పవర్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో ప్రభాస్ సరసన శ్రుతీహాసన కథానాయికగా నటిస్తోంది. జగపతిబాబు, జ్యోతిక, శ్రియారెడ్డి కీలక పాత్రధారులు.



# 19న విజయ్ లియో



కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం 'లియో' త్రిష హీరోయిన్‌గా నటిస్తుండగా.. లోకేశ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్నాడు. అక్టోబర్ 19న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రమోషన్స్ మొదలుపెట్టారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి మేకర్స్ ఫస్ట్ లుక్, టైటిల్ ప్రోమో గ్లింప్స్, ఫస్ట్ సింగిల్ లాంచ్ చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇక ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న లియో మూవీ ట్రైలర్‌కు సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ బయటకు వచ్చింది. ఈ మూవీ ట్రైలర్‌ను అక్టోబర్ 5న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే డేట్ అయితే చెప్పారు కానీ ట్రైలర్ టైం చెప్పకపోవడంతో విజయ్ ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని కళ్ళు కాయలు కాచేలా ఎదురు చూస్తున్నారు. తాజాగా ఒక సాలిడ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. ఇక 'మాస్టర్' తర్వాత విజయ్–లోకేశ్ కాంబోలో వస్తోన్న రెండో చిత్రమిది. ఇదిలా ఉండగా.. తాజాగా ఈ సినిమా సెన్సార్ పూర్తయింది. సెన్సార్ లియో సినిమాకు యూ/ఏ సర్టిఫికేట్‌ను జారీ చేసింది. ఈ విషయాన్ని మేకర్స్ సోషల్ మీడియాలో తెలిపారు. రెండు గంటల నలభై నిమిషాల రన్‌టైమ్‌తో ఈ సినిమా ప్రదర్శితం కానుంది. ఇక రన్ టైమ్ ఈ సినిమాకు కలిసొచ్చేలానే ఉంది

# పీహెచ్‌డీ విద్యార్థులకు న్యాయం చేయండి..

## మంత్రికి విద్యార్థి జేఏసీ నేతల వినతి



**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ యూనివర్సిటీలో పీహెచ్ డీ ఫలితాల్లో జరిగిన అవినీతి అరికట్టి ప్రతిభ గల విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతూ విద్యార్థి జేఏసీ నేతలు శుక్రవారం మడికొండ ఐటీ పార్క్ లో ఐటీ మంత్రి కేటీఆర్ కు కలిసి పూర్తి నివేదికతో వినతిపత్రం అందజేశారు. అవినీతి చేసి పీహెచ్ డీ సీట్లు అమ్ముకున్న వీసీ ప్రొఫెసర్ రమేష్, రిజిస్ట్రార్ శ్రీనివాసరావులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. రెండో జాబితాలో సూపర్ న్యూమరి కోట కింద ప్రతిభ గల విద్యార్థులకు సీట్లు కేటాయించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు స్పందించిన మంత్రి కేటీఆర్ ఉన్నత విద్యామండలి చైర్మన్ లింబాద్రి, సెక్రటరీ వాకాటి కరుణ ఇతర ఉన్నతాధికారులతో కమిటీ వేసి వారం రోజుల్లో నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయడంతోపాటు అవినీతికి పాల్పడిన అధికారులపైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని జేఏసీ నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూయూ విద్యార్థి జేఏసీ చైర్మన్ ఇట్టబోయిన తిరుపతి, అధ్యక్షులు డాక్టర్ మందా వీరస్వామి, నాయకులు గుగులోతు రాజు నాయక్(గిరిజన శక్తి) మెడ రంజిత్(టీజీవీపీ), బొట్ల మనోహర్(బీఎస్ ఎఫ్), ఎండి.పాషా(ఎన్ ఎస్ యూఐ), మాచర్ల రాంబాబు (ఏబీవీపీపి), అంకిల్ల శంకర్ (దళిత శక్తి), అరెగంటి నాగరాజు (బీసీ విద్యార్థి సంఘం), కేతపాక ప్రసాద్ (ఎంవీవీ) ప్రశాంత్, నాగరాజు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

### పలు అభివృద్ధి పనులు ప్రారంభం

**వరంగల్ వాయిస్, వరంగల్ :** గ్రేటర్ వరంగల్ పరిధిలో రూ.900కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను మంత్రి కేటీఆర్ శుక్రవారం ప్రారంభించారు. మొదట జీడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో ప్రగతి నగర్ లో రూ.48 కోట్లతో నిర్మించిన 15 ఎంఎల్డీ ఎస్టీపీని మంత్రి ప్రారంభించారు. రూ. 30 లక్షల వ్యయంతో అభివృద్ధి చేసిన ఎన్ఐటి జంక్షన్ ను, కాజీపేటలో బస్తి దవాఖానను ప్రారంభించారు. రూ.10 కోట్లతో నిర్మించిన ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ను, కుడా ఆధ్వర్యంలో రూ.56 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులను, రూ.100 కోట్లతో టీఎస్ఐఐసీ ద్వారా చేపట్టే పనులను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. జీడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో రూ.30 లక్షలతో అభివృద్ధి చేసిన అలంకార్ జంక్షన్, రూ.9 కోట్లతో నిర్మించిన ల్యాండ్రోమాట్, ట్రాన్స్ఫర్ స్టేషన్, స్మార్ట్ లైబ్రరీలను మంత్రి ప్రారంభించారు. బల్దియా ఆధ్వర్యంలో రూ.332 కోట్లతో టీయూఎఫ్ ఐడీసీ, స్మార్ట్ సిటీ తదితర పథకాల ద్వారా చేపట్టనున్న భద్రకాళి బండ్ సస్పెన్షన్ బ్రిడ్జ్, మ్యూజికల్ ఫౌంటెన్, ప్లానిటోరియం అభివృద్ధి పనులతోపాటు ఆర్ అండ్ బి శాఖ ద్వారా రూ.5 కోట్లతో నిర్మించనున్న మున్నూరు కాపు సంఘం భవనానికి మంత్రి శంకుస్థాపన చేశారు.

# త్వరలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు

## మంత్రి కేటీఆర్

## సిక్స్ మెన్ కమిటీకి సర్క్యులర్ కాపీ అందజేత

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గ్రేటర్ వరంగల్ పరిధిలో ప్రభుత్వం నుంచి వర్కింగ్ జర్నలిస్టులకు అందించాల్సిన ఇళ్ల స్థలాల కేటాయింపు సర్క్యులర్ కాపీని మంత్రి కేటీఆర్ శుక్రవారం సిక్స్ మెన్ కమిటీకి అందజేశారు. హౌజింగ్ సొసైటీల్లో సభ్యత్వం లేని నగర పరిధిలోని అర్హతగల వర్కింగ్ జర్నలిస్టులకు సొంతింటి స్థలం అందించేందుకు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు, వివిధ జర్నలిస్టుల యూనియన్ల నేతల భాగస్వామ్యంతో ఏర్పడ్డ సిక్స్ మెన్ కమిటీ చేస్తున్న పనిని మంత్రి అభినందించారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు అందించేందుకు ధృడ సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి కేటీఆర్ తెలిపారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రెండు సొసైటీలలో లేని అర్హులైన జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం హసన్‌పర్తి మండలం మడిపల్లిలో కేటాయించిన 13 ఎకరాల స్థలానికి సంబంధించి సర్క్యూలర్ కాపీని సిక్స్‌మెన్ కమిటీ సభ్యులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ కు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, సిక్స్‌మెన్ కమిటీ కన్వీనర్ బీఆర్.లెనిన్, కోకన్వీనర్ బొక్క దయాసాగర్, సభ్యులు గడ్డం రాజిరెడ్డి, మస్కపురి సుధాకర్ కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్‌లను కొంతకాలంగా ఇళ్ల స్థలాలు అందించాల్సిందిగా సిక్స్‌మెన్ కమిటీ విజ్ఞప్తి చేస్తున్నది. ఈ రోజు మంత్రి కేటీఆర్ తో భూకేటాయింపు ఉత్తర్వులు తీసుకోవటం వల్ల ఎంతోకాలంగా జర్నలిస్టులు ఎదురుచూస్తున్న చిరకాలకోరిక త్వరలో నెరవేరబోతోందని కమిటీ హర్షం వ్యక్తం చేసింది. సర్క్యులర్ పై వెంటనే జీవో విడుదల చేయాలని ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్‌కు సిక్స్‌మెన్ కమిటీ విజ్ఞప్తి చేసింది. వారి విజ్ఞప్తికి మంత్రి కేటీఆర్ సానుకూలంగా స్పందించారు. సీసీఎస్ఏతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. కాగా భూమి ఇప్పించేందుకు కృషి చేసిన ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయభాస్కర్, పెద్దమనసుతో తన నియోజకవర్గ పరిధిలోని స్థలం అందించిన వరంగల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, వర్ధన్నపేట ఎంఎల్ఏ ఆరూరి రమేష్ కు సిక్స్ మెన్ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. కలెక్టర్ సిక్తాపట్నాయక్, అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ, రెవెన్యూ అధికారులకు, ఇందుకోసం పనిచేసిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. భూకేటాయింపునకు సంబంధించిన విషయంపై అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు స్థలాలు అందించే ఏర్పాట్లపై త్వరలోనే సిక్స్ మెన్ కమిటీ తదుపరి కార్యాచరణ ప్రకటిస్తుందని సిక్స్ మెన్ కమిటీ కన్వీనర్ బీఆర్ లెనిన్ ప్రకటించారు.

# భావితరాలు బాగుండాలి..

## అదే సీఎం కేసీఆర్ ఆశయం

## ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

## మట్టేవాడ ప్రభుత్వ పాఠశాలలో బ్రేక్ ఫాస్ట్ పథకం ప్రారంభం





**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ప్రభుత్వ పాఠశాలల్లోని తరగతి గదిలో విద్యార్థుల ఆకలి నివారించి, పౌష్టికాహార లోపాన్ని తగ్గించడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి అల్పాహారం పథకాన్ని తూర్పు నియోజకవర్గం పరిధిలోని మట్టేవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ తో కలిసి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, కలెక్టర్ పి.ప్రావీణ్య శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ముందు చూపుతో ఆలోచన చేస్తున్నారన్నారు. ఇప్పటికే మన ఊరు మనబడి, మనబస్తీ మనబడిలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి గొప్పగా తీర్చిదిద్దారని ఎమ్మెల్యే అన్నారు. నేడు మరో బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. అల్పాహారం మెనూ బాగుందన్నారు. విద్యార్థుల కోరిక మేరకు ఇతర అల్పాహారం కావాలనుకుంటే ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వాసంతి, కార్పొరేటర్ ఆకుతోట తేజస్విని శిరీష్, ప్రభుత్వ అధికారులు, పాఠశాల యాజమాన్యం, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# సెల్ టవర్ ఎక్కి ఆత్మహత్యాయత్నం

## నచ్చజెప్పిన పోలీసులు



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** వరంగల్ తూర్పు కోట 37 డివిజన్ కు చెందిన యువకుడు కనుకుంట్ల తిలక్ తేజ తన భూమినీ బీఆర్ఎస్ నాయకులు కబ్జా చేశారని ఆరోపిస్తూ శుక్రవారం పెట్రోల్ బాటిల్ తో సెల్ టవర్ ఎక్కి ఆత్మహత్యాయత్యానికి ప్రయత్నించారు. కేటీఆర్ సభ ప్రాంగణానికి చేరువలోనే ఉన్న సెల్ టవర్ ఎక్కడంతో పోలీసులు హైరానా పడ్డారు. స్థానిక అధికార పార్టీ నాయకులు చేసిన అన్యాయాన్ని చెప్పుకుంటూ తనకు న్యాయం చెయాలంటూ వేడుకున్నారు. నాడు తెలంగాణ ఉద్యమం పేరుతో ఎంతో మంది యువకులను పొట్టన పెట్టుకోగా ఎంతోమంది కన్నతల్లులకు కడుపు కోత మిగిల్చారన్నారు. ఇప్పుడు అధికార బీఆర్ ఎస్ పార్టీ నాయకులు కబ్జాలతో అమాయకులైన జీవితాలతో ఆడుకుంటున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక అన్యాయాలు పెరిగాయన్నారు. ప్రభుత్వ పథకాల కోసం కాదు, నా భూమి నాకిప్పించండి అంటూ కోరారు. అరగంటలో మంత్రి కేటీఆర్ రావాలంటూ పట్టుబట్టారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు తిలక్ తేజను ఒప్పించి సెల్ టవర్ దిగేలా చేశారు.

# ఎన్నికల స్టంట్‌గా అల్పాహార పథకం

## బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్

**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచకుండా, సొంత పాఠశాల భవనాలను నిర్మించకుండా, అపరిశుభ్రంగా ఉంటున్న మరుగుదొడ్ల వద్ద మా బీసీ బహుజన పిల్లలు బ్రేక్ ఫాస్ట్ చెయ్యాలా అంటూ బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ ముఖ్యమంత్రి కేసీఆర్ ను ప్రశ్నించారు. హైదరాబాద్ బాగ్ లింగంపల్లి లోని సమితి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల స్టంట్ గానే అల్పాహార పథకాన్ని ప్రవేశ పెట్టారని ఆరోపించారు. రాష్ట్రంలో విద్యను కార్పొరేట్ మయం చేసి అట్టి సంస్థలను నిర్వహించే వ్యక్తులను తన క్యాబినెట్లో మంత్రులుగా కూర్చోబెట్టుకున్న ఘనత కేసీఆర్ కే దక్కుతుందని విమర్శించారు. ఇది తగదన్నట్టు ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు అల్పాహారం అందిస్తున్నామని, కనీవినీ ఎరుగని రీతిలో పథకాలను తెలంగాణ ఆచరిస్తున్నదని, దేశం అనుసరిస్తున్నదని ప్రగల్భాలు పలుకుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలను మభ్యపెట్టడం సరికాదన్నారు..కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని అనవసరమైన ప్రచారం కోసం వాడుకోవడం మాని స్కూల్ పిల్లలకు పటిష్ట భవనాలు నిర్మించాలన్నారు. అల్పాహార పథకం పేరిట ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నాన్ని కేసీఆర్ మానుకోవాలని హితవు పలికారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com